RNI NO: TELTEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

AKSHARA VEDAM TELUGU DAILY


విలేకరులు కావలెను

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును

చీఫ్ ఎడిటర్ -పందిళ్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ -పొన్నం ప్రసాద్ గౌడ్ 9666992524

Published at Karimnagar circulated in : Telangana | సంపుటి : 04 | సంచిక :80 | ఎడిటర్ :పొన్నం ప్రసాద్ గౌడ్ | శనివారం 21-02-2026 | పేజీలు -6 | వెల: రూ. 05.00



2 లో

## ఏలియన్స్ గుట్టు బయటపెడతాం

- వాటికి సంబంధించిన ఫైళ్లను వెల్లడిస్తాం
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి



2 లో

## పాక్ సైనికుల్ని నిర్బంధించిన బీఎల్ఏ ఆర్మీ ..


- తమ వాళ్లే కాదంటున్న పాక్..
- ఐడీలు చూపిన పాక్ సైనికులు బంధీలు
- తాము దేశం కోసం ప్రాణాలిచ్చేందుకు సిద్ధమైతే..
- తమ దేశం కనీసం తమను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం

# ఏఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి

### మానవ మేధస్సుకు సవాల్ విసిరేలా ఏఐ



- సాంకేతిక విప్లవంలో ఇదో అంకం
- హైదరాబాద్‌లో వార్ రూమ్ ఏర్పాటుకు సిద్ధం
- ఏఐ రంగంలో అవకాశాలు అందిపుచ్చుకోవాలి
- ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో సీఎం రేవంత్ రెడ్డి




న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 అక్షర వేదం

గతంలో పారిశ్రామిక విప్లవం వచ్చింది. ఇప్పుడు సాఫ్ట్‌వేర్ విప్లవం నడుస్తోందని, అందులో భాగమే ఏఐ విప్లవమని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ రంగంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి. ఏఐ అభివృద్ధి కోసం ప్రత్యేకమైన వార్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు.. ఏఐ వార్ రూమ్ కోసం హైదరాబాద్ ఎంతో అనువైన ప్రదేశం. హైదరాబాద్‌లో ఏఐ వర్శిటీని ఇప్పటికే సకల వసతులతో ఏర్పాటు చేశామని అన్నారు. ఢిల్లీలో నిర్వహించిన ఏఐ సమ్మిట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం పాల్గొని

-మిగతా 2 లో



## బంగ్లాదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం

- భారత పౌరులకు వీసా సర్వీసుల పునరుద్ధరణ
- రెండు నెలలుగా నిలిచిపోయిన వీసా సర్వీసులు తిరిగి ప్రారంభం
- తారిఖ్ రెహ్మాన్ బంగ్లాదేశ్ ప్రధానిగా పదవీ బాధ్యతలు చేపట్టిన మూడు రోజుల తర్వాత ఈ కీలక పరిణామం



న్యూఢిల్లీ

ఇండియాతో సంబంధాల పునరుద్ధరణ దిశగా తారిఖ్ రెహ్మాన్ సారథ్యంలోని బంగ్లాదేశ్ ప్రభుత్వం తొలి అడుగు వేసింది. భారతీయ పౌరులకు వీసా సర్వీసులను ఢిల్లీలోని బంగ్లాదేశ్ హై కమిషన్ శుక్రవారంనాడు పునరుద్ధరించింది. దీంతో రెండు నెలలుగా నిలిచిపోయిన వీసా సర్వీసులు తిరిగి ప్రారంభమయ్యాయి. బీఎన్‌పీ నేత తారిఖ్ రెహ్మాన్ బంగ్లాదేశ్ ప్రధానిగా పదవీ బాధ్యతలు చేపట్టిన మూడు రోజుల తర్వాత ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. బంగ్లాదేశ్‌లోని అన్ని వీసా సర్వీసులను త్వరలోనే పునరుద్ధరిస్తున్నట్టు సీనియర్ ఇండియన్ కాన్సులర్ అధికారి న్యూఢిల్లీలో గురువారంనాడు ప్రకటించారు. ఈ క్రమంలో భారతీయ పౌరులకు వీసా సర్వీసులను ఢిల్లీలోని బంగ్లాదేశ్ హై

-మిగతా 2 లో

## 15 రోజుల్లో తేల్చాలి..

- అణు ఒప్పందంపై ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్
- ఈలోగా ఒక ఒప్పందానికి రాకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరిక
- మరోవైపు రష్యాతో కలిసి ఇరాన్ నావికా విన్యాసాలు
- ఒకవైపు ఒప్పందంపై చర్చలు అంటూనే.. రెండు దేశాలూ యుద్ధ సన్నాహాలు



న్యూఢిల్లీ


అమెరికా- ఇరాన్ మధ్య ఉన్న వివాదం ఎటూ తేలడం లేదు. తమతో అణు ఒప్పందం చేసుకుని తీరాల్సిందే అని ఇరాన్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తిడి తెస్తున్నాడు. అయితే, ఈ అంశంపై ఇరాన్ కొన్ని షరతులు విధించింది. ఒకవైపు ఒప్పందంపై చర్చలు అంటూనే.. రెండు దేశాలూ యుద్ధ సన్నాహాలు కూడా చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్ ఇచ్చాడు. 10-15 రోజుల్లో ఇరాన్ తమతో అణు ఒప్పందం చేసుకుని తీరాలని అల్టిమేటమ్ ఇచ్చాడు.

-మిగతా 2 లో

# హామీలను అమలు చేసేలా బడ్జెట్ రూపొందించాలి

### కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్

- అధికారంలోకి వచ్చి 800 రోజులైనా ఒక్క హామీకి దిక్కులేదు
- నెలకు రూ. 2500 ఇస్తామని ఆశచూపి మహిళల ఓట్లు దండుకున్నారు
- వెంటనే బడ్జెట్‌లో మహిళలకు నిధులు కేటాయించాలని డిమాండ్
- ఎన్నికల ముందు రాసిచ్చిన బాండ్ పేపర్ల గతేమయ్యింది
- కేసీఆర్ ఇచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా ఎగ్గొటారు
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



సిద్దిపేట ఫిబ్రవరి 20 అక్షర వేదం

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసేలా బడ్జెట్‌లో నిధులు పొందుపరచాలని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్ రావు (డిమాండ్ చేశారు. వాస్తవాలకు దగ్గరగా బడ్జెట్‌ను తయారు చేయాలని సూచించారు. సిద్దిపేట పట్టణంలోని 37వ వార్డులో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారువంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని సోనియా, రాహుల్ రాసిచ్చిన బాండ్ పేపర్లు ఏమాయ్యాయని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి 800 రోజులైనా ఒక్క హామీకి

-మిగతా 2 లో

## భవిష్యత్‌లో అమరావతి క్వాంటమ్‌పై చర్చిస్తారు

- కంప్యూటింగ్ పరకరాలకు క్వాంటం ఎకోసిస్టమ్‌కు రూపకల్పన
- డీప్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకెళ్లేలా దృష్టి
- స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ పార్క్ లాంటి పారిశ్రామిక క్లస్టర్లు
- ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు
- పలు సంస్థలతో ఎంఓయూలు కుదుర్చుకున్న ఏపి ప్రభుత్వం




న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 అక్షర వేదం

అమరావతి క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచమంతా మాట్లాడే రోజు సమీప భవిష్యత్‌లో వస్తుందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన పరికరాలను కూడా తయారు చేసేలా క్వాంటం ఎకోసిస్టమ్‌కు రూపకల్పన చేసినట్లు తెలిపారు.ఏపీలో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడిటెక్ పార్క్‌లాంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని వివరించారు.

-మిగతా 2 లో

## ఏప్రిల్‌లో తెలంగాణలో సర్ ప్రక్రియ

- జిల్లాల అధికారులకు ఎన్నికల అధికారి సూచనలు




హైదరాబాద్, ఫిబ్రవరి 20 అక్షర వేదం

ఏప్రిల్‌లో ప్రారంభం కానున్న ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ ఎస్ఐఆకు సంబంధించి సన్నాహకాలను వేగవంతం చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి శిక్షణ కార్యక్రమాలను ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని సీఈవో కార్యాలయం నుంచి మెదక్, మల్కాజిగిరి, సంగారెడ్డి, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల సహాయ ఎన్నికల నమోదు అధికారులకు ఆన్‌లైన్ శిక్షణ నిర్వహించారు.మొత్తం 195 మంది ఏఈఆర్ఓలు ఈ శిక్షణలో పాల్గొన్నారు. ఓటరు జాబితాల తయారీ, నవీకరణ, నిర్వహణ అంశాలపై విపులంగా

-మిగతా 2 లో

## హిందూ మహా సముద్ర రక్షణే లక్ష్యం

- అంతర్జాతీయ ఫోరం అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన భారతనౌకాదళం
- సభ్య దేశాల మధ్య సమన్వయం పెంచుతాం : దినేష్ కె త్రిపాఠి




న్యూఢిల్లీ,

విశాఖ కేంద్రంగా ఈనెల 15 నుంచి జరుగుతోన్న ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్) మిలాన్-2026లో భాగంగా శుక్రవారం తూర్పునౌకాదళంలో 9వ ఇంటర్నేషనల్ ఓషన్ నేవల్ సింపోజియం (ఐఒఎన్ఎస్ -ఐయాన్స్) కాన్‌క్లేవ్ జరిగింది. 'హిందూ మహా సముద్ర ప్రాంతంలో సముద్ర భద్రతను పటిష్టం చేసే దిశగా భారత్ మరో కీలక అడుగు వేసింది. భారత నౌకాదళం దీని అధ్యక్ష్య బాధ్యతలను స్వీకరించింది. రాయల్ థారులాండ్ నేవీ నుంచి నేవల్ చీఫ్ (అడ్మిరల్) దినేష్ కె త్రిపాఠి ఈ బాధ్యతలను తీసుకున్నారు. 2008లో ఐఒఎన్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షత దేశంగా భారత్ ఉండేది. రెండేళ్ల పాటు అధ్యక్షత దేశంగా కొనసాగింది. మళ్లీ 16 ఏళ్ల తర్వాత ఈ గౌరవాన్ని ఇండియన్ నేవీ దక్కించుకుంది. 33 దేశాలకు చెందిన

-మిగతా 2 లో

## పాక్ సైనికుల్ని నిర్బంధించిన బీఎల్ఏ ఆర్మీ..

- తమ వాళ్లే కాదంటున్న పాక్..
- ఐడీలు చూపిన పాక్ సైనిక బంధీలు
- తాము దేశం కోసం ప్రాణాలిచ్చేందుకు సిద్ధమైతే..
- తమ దేశం కనీసం తమను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం



న్యూఢిల్లీ,
పాకిస్తాన్ సైన్యానికి, బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) కి మధ్య నడుస్తున్న సైనికుల కిడ్నాప్ అంశం కీలక మలుపు తిరిగింది. బీఎల్ఏ ఆధీనంలో ఉన్న సైనికులు తమ వాళ్లు కాదని పాకిస్తాన్ ఆర్మీ ప్రకటించింది. దీంతో బీఎల్ఏ చెరలో ఉన్న పాక్ సైనికులు తమ ఐడీలు చూపించారు. పాక్ ఆర్మీ తమను పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జనవరి చివరి వారంలో పాక్ సైన్యంపై బీఎల్ఏ మెరుపు దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో పాక్ సైనికులు, బీఎల్ఏ సభ్యులు కూడా మరణించారు. రెండువైపులా కొందరినీ ఆధీనంలోకి తీసుకున్నారు. ఈ దాడుల సందర్భంగా బీఎల్ఏ సభ్యుల్ని పాక్ ఆర్మీ అరెస్ట్ చేస్తే.. కొందరు పాక్ సైనికుల్ని బీఎల్ఏ కిడ్నాప్ చేసింది. తమ ఆధీనంలో ఏడుగురు పాక్ సైనికులు ఉన్నట్లు ఇటీవల బీఎల్ఏ ప్రకటించింది. బంధీలుగా ఉన్న పాకిస్తాన్ సైనికులకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు కూడా విడుదల చేసింది. వారిని విడుదల చేయాలంటే పాకిస్తాన్ ఆర్మీ అరెస్టు చేసిన తమ వారిని విడుదల చేయాలని బీఎల్ఏ డిమాండ్ చేసింది. లేకుంటే తమ ఆధీనంలో ఉన్నవారిని చంపేస్తామని హెచ్చరించింది. ఇందుకు ఈ నెల 22 వరకు గడువిచ్చింది. అంటే ఇంకా రెండు రోజులే ఉంది. అయితే, ఈ విషయంలో పాకిస్తాన్ భిన్నంగా స్పందించింది. తమ సైనికులకు సంబంధించి ఎవరూ మిస్ కాలేదని తెలిపింది.అంతేకాదు.. బీఎల్ఏ ఆధీనంలో ఉన్నవారు తమ సైనికులే కాదని తేల్చిచెప్పింది. దీంతో బంధీలుగా ఉన్న పాక్ సైనికులు షాకయ్యారు. తమకు సంబంధించిన ఐడీలు చూపిస్తూ వీడియో విడుదల చేశారు. ఈ ఐడీ కార్డు పాక్ ప్రభుత్వమే జారీ చేసిందన్నారు. తాము పాక్ సైనికులం కాకుంటే మరెవరని ప్రశ్నించారు. తమ కుటుంబ పరిస్థితి గురించి వివరించారు. తాము దేశం కోసం ప్రాణాలిచ్చేందుకు సిద్ధమైతే.. తమ దేశం కనీసం తమను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశం చివరకు ఎటు వెళ్తుందో చూడాలి.

## బంగ్లాదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం

మొదటి తరువాయి

కమిషన్ శుక్రవారంనాడు పునరుద్ధరించింది. కొద్దికాలం క్రితం భారత వ్యతిరేక యువనేత షరీఫ్ ఒస్మాన్ హదీ హత్యకు గురికావడం బంగ్లాదేశ్‌లో తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. హదీ హత్యానంతరం హిందూ మైనారిటీలపై దాడులు, హత్యాకాండలు చోటుచేసుకున్నాయి. దీంతో ఇరుదేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి. గత డిసెంబర్ నుంచి భారత్-బంగ్లా మధ్య వీసా సర్వీసులు నిలిచిపోయాయి. అయితే యూనస్ తాత్కాలిక ప్రభుత్వం తప్పుకోవడం, ప్రజాస్వామ్యబద్ధంగా తారిఖ్ రెహ్మాన్ ఎన్నికకావడంతో భారత్-బంగ్లా మధ్య సంబంధాల పునరుద్ధరణకు సానుకూల సంకేతాలు వెలువడుతున్నాయి.

## 15 రోజుల్లో తేల్చాలి..

మొదటి తరువాయి

ఒకవేళ ఈలోగా ఒక ఒప్పందానికి రాకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించాడు. "ఇరాన్‌తో అణు ఒప్పందం అంత సులభం కాదని కొన్నేళ్లుగా అర్థమైంది. అయితే, మేం తప్పకుండా అణు ఒప్పందం చేసుకుని తీరాలి. లేకుంటే ఇరాన్ విషయంలో ఎలాంటి పరిణామాలైన జరగవచ్చు. పది రోజుల్లో సరైన ఫలితం కనిపించాలి" అని ట్రంప్ వ్యాఖ్యానించాడు. ఇరు దేశాలూ ఇలా చర్చలు అంటున్నా ఎవరికి వారు యుద్ధ సన్నాహాల్లో ఉన్నారు. ఈ ప్రాంతంలో అమెరికా సైనిక చర్యలు ప్రారంభించింది. మధ్యధరా సముద్రంలో ఎయిర్ క్రాఫ్ట్ క్యారియర్ (యుద్ధనౌక)ను మోహరించింది. ఈ ప్రాంతంలో సైనిక చర్య చేపట్టాలంతే తగినంత పూర్తిస్థాయి సైన్యం కావాలని సీనియర్ ఆర్మీ అధికారులు అంటున్నారు. మార్చి నెల మధ్యలో ఈ చర్యలకు అవకాశం ఉందని భావిస్తున్నారు.ఇదే సమయంలో ఇరాన్ కూడా తన ఆయుధాల్ని సిద్ధం చేస్తున్నట్లు కనిపిస్తోంది. అణ్వాయుధాల విషయంలో ఇటీవలే జెనీవాలో ఇరాన్-అమెరికా మధ్య కొన్ని చర్చలు జరిగాయి. ఇరాన్ అణ్వాయుధాల తయారీని ఆపాలని అమెరికా డిమాండ్ చేస్తోంది. కానీ, దీనిపై చర్చించేందుకు ఇరాన్ నిరాకరించింది. ఇదే సమయంలో అమెరికా, ఇజ్రాయెల్ కలిపి ఇరాన్‌పై దాడి చేస్తాయనే ప్రచారం జరుగుతోంది. మరోవైపు రష్యాతో కలిసి ఇరాన్ నావికా విన్యాసాలు నిర్వహించింది. అగ్రదేశాలు ఇలాంటి చర్యలకు దిగుతుండటంతో ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి.

## ఎప్రిల్‌లో తెలంగాణలో సర్ ప్రక్రియ

మొదటి తరువాయి




అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాల్లో చేర్చడం, అనర్హుల పేర్లను తొలగించడం, వివరాల సవరణ వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించారు.రాబోయే ఎస్ఐఆర్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సన్నాహకాలను సమయానికి పూర్తి చేయాలని సుదర్శన్ రెడ్డి అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఓటరు జాబితాల స్వచ్ఛతను కాపాడటంలో ఏఈఆర్‌ఓల పాత్ర అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. న్నికల పక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఈ శిక్షణ కార్యక్రమాలు దోహదం చేస్తాయని అధికారులు తెలిపారు.


## హిందూ మహా సముద్ర రక్షణే లక్ష్యం

నౌకాదళాధిపతులు, సముద్ర భద్రతా సంస్థల ప్రతినిధులు ఈ సమావేశానికి శుక్రవారం హాజరయ్యారు.

# ఏఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి

మొదటి తరువాయి

ప్రసంగించారు. మానవ చరిత్రలో అగ్ని, చక్రం, వ్యవసాయం, విద్యుత్, ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణలు ప్రపంచాన్ని ఎలా మార్చాయో ప్రస్తావించారు. ఏఐ కూడా అలాంటి విప్లవాత్మక సాంకేతికతేనని, ఇది కేవలం ఇంకొక టెక్నాలజీ కాదని, మానవ పరిణామ క్రమంలో అత్యంత శక్తివంతమైన మలుపని అభివర్ణించారు. మునుపటి యంత్రాల మాదిరిగా కాకుండా ఏఐ స్వయంగా నేర్చుకోగలదని, విశ్లేషించ గలదని, నిర్ణయాలు తీసుకోగలదని పేర్కొన్నారు. రోబోటిక్స్‌తో కలిసినప్పుడు యంత్రాలు మానసిక మేధస్సుతో పాటు శారీరక సామర్థ్యాన్ని కూడా పొందుతున్నాయని వివరించారు. ప్రపంచ ఏఐ పోటీ ఇప్పటికే ప్రారంభమైందని.. కొన్ని దేశాలు, కంపెనీలు ముందంజలో ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఏఐ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయి. వాటిని భారత్ అందిపుచ్చు కోవాలి. ఏఐలో స్టార్టప్‌లను ప్రోత్సహించాలి. ప్రతి ఆరు నెలలకోసారి హైదరాబాద్ వంటి ప్రదేశంలో ఏఐ సదస్సులు జరగాలని రేవంత్ అన్నారు. ప్రపంచంలోని టెక్నాలజీ దిగ్గజాలన్నీ ఈ సదస్సుకు వచ్చాయని, ఆలోచనలే మన జీవితాలను మార్చివేస్తాయని చెప్పారు. మనిషి అత్యున్నత ఆవిష్కరణ అయిన ఏఐ ఫలితాలు మన కోసం చూస్తున్నాయి. మనిషి కంటే ఏఐకి ఎక్కువ తెలివితేటలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ ముందంజలో నిలవాలంటే కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని తెలంగాణ





ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఏఐ వినియోగం, నియంత్రణ, చట్టపరమైన మార్గదర్శకాలు, జాతీయ భద్రత వంటి అంశాలను సమగ్రంగా నిర్వహించేందుకు ప్రత్యేక వ్యవస్థ అవసరమని సీఎం స్పష్టం చేశారు. గత పారిశ్రామిక విప్లవాల సమయంలో జరిగిన అవకాశ నష్టాలను గుర్తు చేస్తూ, ఈసారి భారత్ అలాంటి తప్పిదం చేయకూడదని హెచ్చరించారు. సేవలు, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విజయం సాధించిన భారత్, ప్రపంచ స్థాయి కోర్ టెక్నాలజీ ఉత్పత్తుల్లో కూడా నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ పరిణామాలను నిశితంగా పర్యవేక్షించేందుకు కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతో జాతీయ ఏఐ వార్ రూమ్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. కేంద్రం అనుమతిస్తే హైదరాబాద్‌లో అలాంటి వార్ రూమ్ నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రపంచ స్థాయి పరిశోధనలకు ఊతమిచ్చే ఏఐ యూనివర్సిటీని దేశంలో స్థాపించాలని సూచించారు. ఏఐ విస్తరణ నేపథ్యంలో ఉపాధిపై ఉద్భవిస్తున్న ఆందోళనలను ప్రస్తావిస్తూ.. కొన్ని రంగాల్లో ఉద్యోగ నష్టాలు సంభవించవచ్చని పేర్కొన్నారు. అయితే సరైన రీస్కిల్లింగ్, అప్-స్కిల్లింగ్ చర్యల ద్వారా ఏఐ వల్ల సృష్టించబడే కొత్త అవకాశాలు మరింత విస్తృతంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. యువతను ఏఐ - ఆధారిత భవిష్యత్తుకు సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు.స్టార్టప్‌లకు మద్దతు కల్పించేందుకు జాతీయ ఏఐ నిధి ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దేశవ్యాప్తంగా ఏఐ ఆవిష్కరణలకు కేంద్రంగా నిలిచే 'ఏఐ స్టార్టప్ విలేజ్'ను తెలంగాణలో ఏర్పాటు చేయడానికి రాష్ట్రం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఏఐ రంగంలో విధానాలు, చట్టాలు, నైతిక ప్రమాణాలకు మార్గనిర్దేశర చేసే అత్యున్నత సంస్థగా ఇండియా ఏఐ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు.సామాజిక న్యాయం, పేదరిక నిర్మూలన, ప్రజా సేవల మెరుగుదల, జాతీయ భద్రతకు తోడ్పడేలా.. ఏఐ అభివృద్ధి ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. బాధ్యతాయుతమైన, సమ్మిళిత, భవిష్యత్ దృష్టితో కూడిన ఏఐ వ్యవస్థను నిర్మించేందుకు ప్రపంచ నిపుణులు, సంస్థలు కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ మార్పు యుగంలో భారత్ నాయకత్వం వహించాల్సిన సమయం ఇదేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

# ఏలియన్స్ గుట్టు బయటపెడతాం

**-వాటికి సంబంధించిన ఫైళ్లను వెల్లడిస్తాం**
**-అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి**

వాషింగ్టన్,
అమెరికాలో ఏలియన్స్, యూఎఫ్ఓ లకు సంబంధించిన ప్రభుత్వ ఫైళ్లను విడుదల చేసే పక్రియను ప్రారంభించాలని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశించారు. గ్రహాంతరవాసులు, గుర్తుతెలియని ఎగిరే వస్తువులకు సంబంధించిన రహస్య ఫైళ్లను గుర్తించి.. వాటిని బహిర్గతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ట్రంప్ తీసుకున్న ఈ సంచలన నిర్ణయంతో గ్రహాంతర వాసుల ఉనికిపై దశాబ్ద కాలంగా సాగుతున్న అమెరికన్ల ఉత్కంఠకు తెరపడనుంది. ప్రజల్లో ఈ రహస్యాల పట్ల ఉన్న ఆసక్తిని తీర్చాలని భావించే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తన ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ పేర్కొన్నారు. యూఎస్ మాజీ ప్రెసిడెంట్ బరాక్ ఒబామా.. గ్రహాంతరవాసులు ఉన్నారని ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో వ్యాఖ్యానించడంతో ఈ వివాదం రాజుకుంది. దీనిపై ఒబామా నాడు మాట్లాడుతూ.. 'గ్రహాంతర వాసులు ఉన్నది నిజమే కావచ్చు. కానీ




నేనెప్పుడూ వారిని చూడలేదు' అని అన్నారు. అమెరికాలోని ఏరియా 51లో వారిని దాచిపెట్టారనే ప్రచారంలో ఎలాంటి వాస్తవమూ లేదని ఆయన వ్యాఖ్యానించారు. తన పదవీ కాలంలో ఏలియన్స్ భూమిపై సంచరించినట్టు ఎలాంటి ఆధారాలూ లభించలేదని స్పష్టం చేశారు. అయితే.. ఈ సమాచారాన్ని ఒబామా బహిర్గతం చేయడాన్ని తప్పుబట్టారు ట్రంప్. క్లాసి÷డ్ సమాచారాన్ని బయటపెట్టి ఒబామా పెద్ద తప్పుచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైరల్ అయిన ఒబామా 'ఏరియా 51' వ్యాఖ్యలను ట్రంప్ ఉదహరిస్తూ.. 'ఏలియన్స్‌లో ఎవరున్నారో నిజంగా నాకు తెలియదు. కానీ ప్రభుత్వం వద్దనున్న సమాచారాన్ని మాత్రం బయటపెడతాను' అని ట్రంప్ పేర్కొన్నారు. అయితే.. గ్రహాంతర సాంకేతికతకు సంబంధించి తమ వద్ద ఎలాంటి ఆధారాలూ లభించలేదని 2024 మార్చిలో పెంటగాన్ ఓ నివేదికలో పేర్కొంది. రెండో ప్రపంచ యుద్ధం అనంతరం.. వాటికి సంబంధించిన సమాచారమేమీ లేదని.. ఆకాశంలో కనిపించిన వింత వస్తువులు సహజమైనవి కావచ్చని స్పష్టం చేసింది. కానీ దీనిపై ఇప్పుడు ట్రంప్ సెక్రటరీ ఆఫ్ వార్ సహా ఇతర ఏజెన్సీ సంస్థలను రంగంలోకి దింపి ఈ రహస్య పక్రియను ఛేదించేందుకు యత్నించడం చర్చనీయాంశమైంది. అయితే.. ఈ రహస్య పత్రాలను ప్రజల ముందుకు తీసుకువస్తారా లేదా అనే విషయమై ఎలాంటి స్పష్టతనివ్వలేదు ట్రంప్. ఈ÷ళ్లలో అత్యంత సంక్లిష్టమైన, ఆసక్తికరమైన, ముఖ్యమైన విషయాలకు సంబంధించిన సమాచారం ఏది ఉన్నా బహిర్గతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఏది ఏమైనా ట్రంప్ తాజా నిర్ణయంతో.. అంతరిక్షంలో ఉన్న ఇతర జీవుల ఉనికిపై అమెరికా ప్రభుత్వ అధికారిక వైఖరి ఏంటనే దానిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. దీంతో ఎన్నో ఖగోళ విషయాలు బయటకు వస్తాయని, చాలా మందికి అంతుచిక్కని ప్రశ్నలకు సమాధానం లభించనుందని శాస్త్రవేత్తల్లో ఆసక్తి నెలకొంది.

# హామీలను అమలు చేసేలా బడ్జెట్ రూపొందించాలి

మొదటి తరువాయి

దిక్కులేదని, గెలిచిన నెలకే వృద్ధులు, బీడీ, చేనేత, గీత కార్మికులకు రూ. 4000 పెన్షన్ అన్నారు. 27 నెలలైనా రాలేదని మండిపడ్డారు. ఈ బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క నిధులు పెడతారా, లేదా? అంటూ ప్రశ్నించారు. నెలకు రూ. 2500 ఇస్తామని ఆశచూపి మహిళల ఓట్లు దండుకున్నారు. ఒక్కరికైనా రూపాయి ఇవ్వలేదని ఆరోపించారు. వెంటనే బడ్జెట్‌లో మహిళలకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ ఇచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా ఎగ్గొట్టారని, రాజీవ్ యువ వికాసం అంతా బూటకమని మండిపడ్డారు. కాంగ్రెస్ తెచ్చిన ఎస్సీ, బీసీ, రైతు డిక్లరేషన్లన్నీ ఉత్త మాటలే. అసెంబ్లీలో మాయ మాటలు మాని, వాస్తవ బడ్జెట్ ను ప్రవేశపెట్టాలని కోరారు. ఈ నెల 26వ తేదీ నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రజలకిచ్చిన హామీలకు నిధులు కేటాయించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను డిమాండ్ చేశారు. చదువుకునే పిల్లలకు టెన్త్ పాస్ అయితే రూ. 10వేలు, ఇంటర్ పాస్ అయితే రూ. 25 వేలు, డిగ్రీకి రూ. 50వేలు, పీజీ చదివితే లక్ష రూపాయలు ఇస్తామని చెప్పి, ఈరోజు వరకు ఒక్క విద్యార్థికి కూడా ఒక్క రూపాయి ఇచ్చిన పాపాన పోలేదని దుయ్యబట్టారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, ఏటా రూ. 20 వేలు కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక బీసీలకు కాంగ్రెస్ పార్టీ మొండిచేయి చూపిందని విమర్శించారు . వరంగల్ సభలో రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ అని చెప్పి మాయమాటలు చెప్పారని, ఏటా రూ. 15వేలు రైతుబంధు, పంటల బీమా, అన్ని పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి రైతులను నిలువునా దగా చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, యువత.. ఇలా అన్ని వర్గాలను మోసం చేసిందని పేర్కొన్నారు. గతంలో అవ్వాతాతలకు కేవలం రూ. 200 ఉన్న పెన్షన్‌ను కేసీఆర్ రూ. 2 వేలకు చేయగా కాంగ్రెస్ రూ. 4వేలు ఇస్తామని హామీ ఇప్పటి వరకు నెరవేర లేదని అన్నారు. ఈనెల 26న ప్రవేశపెట్టే బడ్జెట్‌లో బీడీ కార్మికులు, వృద్ధులు, వితంతువులు, ఎయిడ్స్ బాధితులు, గీత , చేనేత కార్మికులందరికీ తక్షణమే రూ. 4వేలు పెన్షన్ ఇచ్చేలా నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో చెప్పిన మాటలకు కూడా విలువ లేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం ఈ బడ్జెట్‌నైనా వాస్తవాల ఆధారంగా, వాస్తవికతకు దగ్గరగా రూపొందించాలని, రూ. 4000 పెన్షన్, మహిళలకు నెలకు రూ. 2500 ఇచ్చే హామీలను అమలు చేసేలా బడ్జెట్‌లో నిధులు పొందుపరచాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

# భవిష్యత్‌లో అమరావతి క్వాంటమ్‌పై చర్చిస్తారు

మొదటి తరువాయి

ఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ప్రపంచ క్వాంటమ్ - ఏఐ రంగాలకు చెందిన దిగ్గజ సంస్థల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐబీఎం సహా వివిధ ప్రముఖ సంస్థలతో సీఎం చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది. డీప్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకెళ్లేలా తమ ప్రభుత్వం దృష్టి సారిస్తోందని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఏపీలో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ పార్క్ లాంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించటంతో పాటు.. క్వాంటం ఎకో సిస్టంను తీర్చిదిద్దుతున్నామని వివరించారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం నిర్వహిస్తున్న కృత్రిమ మేధస్సు ద్వారా పోటీతత్వం అంశంపై జరుగుతున్న రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌కు సీఎం చంద్రబాబు హాజరై.. తన అభిప్రాయాలను పంచుకు న్నారు. ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్, వరల్డ్ ఎకనామిక్ ఫోరం సీఈఓ బోర్కే బ్రెండేతో కలిసి పాల్గొన్నారు. సమీప భవిష్యత్‌లో అమరావతి క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచం అంతా మాట్లాడే రోజు వస్తుందని చెప్పుకొచ్చారు. గూగుల్ లాంటి సంస్థల రాకతో ఏపీలోని విశాఖపట్నం ఏఐ డేటా హబ్‌గా మారుతుందని తెలిపారు. ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన పరికరాలను కూడా తయారు చేసేలా క్వాంటం ఎకో సిస్టం రూపకల్పన చేస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టాలన్న ఆకాంక్షతో ప్రధాని నరేంద్రమోదీ పనిచేస్తున్నారని.. దేశం దాన్ని సాధించి తీరుతుందని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అద్భుతాలను సాధిస్తుందనే విశ్వాసం తమకు ఉందని చెప్పుకొచ్చారు. పౌరులందరికీ ప్రయోజనం కలిగేలా సావరిన్ ఏఐని వినియోగించేందుకు ప్రభుత్వ పరంగా ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. డీప్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకెళ్లేలా ఏపీ దృష్టి సారిస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఎపీలో క్వాంటమ్ - ఏఐ రంగాల్లో నైపుణ్యాభి వృద్ధి, మౌళిక వసతుల అభివృద్ధి కల్పించే దిశగా ఏడు ఒప్పందాలు కుదుర్చుకుంది సర్కార్. ఏపీని క్వాంటమ్ - ఏఐ హబ్‌గా తీర్చిదిద్దడం... అమరావతిలోని క్వాంటమ్ వ్యాలీకి జాతీయ, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చేలా ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. భవిష్యత్ టెక్నాలజీని అందిపుచ్చుకునేలా విద్యార్థులు, యువతకు ఏఐ - క్వాంటమ్ రంగాల్లో శిక్షణ, ప్రభుత్వ శాఖల్లో ఏఐ - క్వాంటమ్ వినియోగం, టెక్నాలజీ ద్వారా ప్రజలకు సేవలను సులభతరం చేయడం వంటి అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది.

# ఖనిలో కలకలం రేపిన కత్తిపోట్లు..!!

**ఆస్థి కోసం సహోదరుని పై హత్య ప్రయత్నం చేసిన అన్న... తెల్లవారుజామున కత్తితో దాడి ...ముగ్గురికి తీవ్ర గాయాలు**

**నిందితున్ని అరెస్ట్ చేసిన గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు**







**అక్షరవేదం/గోదావరిఖని: ఫిబ్రవరి20**
గోదావరిఖని మార్కండేయ కాలనీలో రెండు కుటుంబాల మధ్య ఆస్థి, ఇతర వివాదాల కారణంతో కత్తి తో దాడి చేసి హత్యాయత్నం ఘటన కలకలం రేపింది. గోదావరిఖని ఏసిపి ఎం రమేష్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి కలిసి శుక్రవారం మార్కండేయ కాలనీకి చెందిన గాడిచెర్ల రామ్ దూత్(28) అరెస్ట్ వివరాలు వెల్లడించారు. నిందితుడు దాడికి ఉపయోగించిన కత్తి, మొబైల్ స్వాధీనం చేసుకున్నారు.

**వివరాల్లోకి వెళితే...**
నిందితుడు గాడిచెర్ల రామ్ దూత్(28) బిటెక్ చదివి ప్రస్తుతం సోరియాసిస్ చర్మ వ్యాధితో ఇంట్లోనే ఉంటున్నాడు. నిందితుని తాత రాయమల్లు కట్టించిన ఇంటిలో పెద్ద కుమారుడు సారయ్య కుటుంబం ఒక భాగంలో ఉండగా, చిన్న కుమారుడు శ్రీనివాస్ కుటుంబం మరో భాగంలో ఇద్దరు కుమారుల కుటుంబాలు పక్కపక్కనే నివసిస్తున్నారు. శ్రీనివాస్ పదకొండు నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన భార్య సుమిత్రి, కుమారుడు ప్రణయ్ (22), కుమార్తె సువర్చల, సుమిత్ర తల్లి కొమురమ్మ అక్కడే ఉంటున్నారు. నిందితుడు రామ్ దూత్ తండ్రికి ఫిట్స్, బీపీ సమస్యలు ఉండగా, తల్లికి గుండె సమస్యలు ఉన్నాయి. పిన్ని సుమిత్ర కిరాణా దుకాణంలో సిగరెట్లు, గుట్కా, పాన్ మసాలా అమ్ముతుండగా, వాటి వాసన, సిగరేట్లు అక్కడే త్రాగడం వల్ల వచ్చే పొగ కారణంగా తమ ఆరోగ్యం దెబ్బతింటోందని రామ్ దూత్ కుటుంబం పలుమార్లు అభ్యంతరం వ్యక్తం చేసారు. ఈ విషయంపై తరచూ గొడవలు జరిగాయి. నిందితుడు రామ్ దూత్ తండ్రి, చిన్న నాన్న (బాబాయ్ ) కుటుంబ ఆస్తి తనకే వస్తుందని భావించి బాబాయ్ కుటుంబ సభ్యులను చంపాలని రామ్ దూత్ నిర్ణయించుకొని, గత సంవత్సరం అక్టోబర్ 5న అమెజాన్ ద్వారా కొబ్బరి కత్తి కొనుగోలు చేసి ఇంట్లో దాచుకున్నాడు. హత్యకు గల కారణాలను ఒక నోటు బుక్కులో కూడా రాసుకున్నాడు. నిందితుడి పథకంలో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున సుమారు ఉదయం 5గంటల సమయంలో, పిన్ని సుమిత్ర నిద్ర లేచి, తలుపులు తీసి , బాత్రూం కు వెళ్లగా రామ్ దూత్ కత్తితో పక్కింట్లోని బాబాయ్ ఇంటికి వెళ్లి పడుకుని ఉన్న ప్రణయ్ ఛాతీ, భుజాలు, మెడపై దాడి చేశాడు. అరుపులు విని అడ్డుకున్న కొమురమ్మకు ముఖం, చెవి, చేతిపై గాయాలు అయ్యాయి. తరువాత సుమిత్ర ముఖం, చేతులపై కత్తితో దాడి చేసి తీవ్ర గాయాలు చేశాడు . అరుపులు విని అక్కడికి వచ్చిన చుట్టూ ప్రక్కన వ్యక్తులు నిందితుడిని అడ్డుకుని కత్తి లాక్కొన్నారు. దాడి సమయంలో బట్టలపై రక్తం పడటంతో బట్టలు మార్చుకుని రామ్ దూత్ ఇంటి నుండి పారిపోయాడు. వారిని మొదటగా గోదావరిఖని గవర్నమెంట్ హాస్పిటల్ కు తర్వాత కరీంనగర్ లోని ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. నిందితుడు ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్ వద్ద దాక్కొని బస్ స్టాండ్ కు వెళ్తున్నాడనే సమాచారం మేరకు ఇన్స్పెక్టర్ ఇంద్రాసేనా రెడ్డి, అక్కడకి వెళ్లి నిందితుడిని పోలీస్ స్టేషన్ తరలించి అరెస్ట్ చేసి కోర్ట్ లో హాజరు పరిచి రిమాండ్ కి తరలించడం జరిగిందని ఏసీపీ తెలిపారు.

# రజతోత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎంపీ చామల



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి/మేడిపల్లి:ఫిబ్రవరి 20,**
తెలంగాణ రాష్ట్ర మరుగుజ్జుల సంక్షేమ సంఘం 25 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈనెల 26 తారీకు రవీంద్రభారతిలో నిర్వహించ తలపెట్టిన రజతోత్సవ వేడుకల ఆహ్వాన పత్రికను భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కి అందజేశారు.
హైదరాబాద్‌లోని ఎంపీ నివాసంలో కలిసిన సంఘం ప్రతినిధులు, ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేయాలని ఆయనను కోరారు. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ కార్యక్రమానికి హాజరవుతానని హామీ ఇచ్చారు.మరుగుజ్జుల సంక్షేమం పట్ల మానవతా దృక్పథంతో స్పందించిన ఎంపీ, రజతోత్సవ వేడుకల నిర్వహణ కోసం మరియు సంఘం కార్యకలాపాలకు మద్దతుగా 50 వేల రూపాయల ఆర్థిక సహాయంను తక్షణమే అందజేశారు.సమాజంలో వెనుకబడిన వర్గాలకు, ముఖ్యంగా శారీరక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి అండగా ఉండటం తన బాధ్యత అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.మరుగుజ్జుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు.సంఘం ప్రతినిధులు ఎంపీ కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మరుగుజ్జుల సంక్షేమ సంఘం రాష్ట్ర,అధ్యక్షుడు మల్లేష్ జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**అక్షరవేదం/గోదావరిఖని: ఫిబ్రవరి20**
రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శుక్రవారం కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని, శ్రీ కాళహస్తి ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజల శ్రేయస్సు, శాంతి, సౌభాగ్యాల కోసం ప్రార్థనలు చేశారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి వేదాశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఘనంగా భూపతి చంద్ర స్మారక కథానికల బహుమతి ప్రదానోత్సవ సభ-26




**హైదరాబాద్, ఫిబ్రవరి 20 (అక్షర వేదం) :**
తెలుగు కథానికాలలో రచయితలకు పరిశోధన, పరిశీలన ఉండాలని, అప్పుడు సరికొత్త కథలు వస్తాయని కేంద్ర సాహిత్య అకాడమీ, తెలుగు సలహా మండలి కన్వీనర్ ప్రొ.సి.మృణాళిని పేర్కొన్నారు. అబిడ్స్ బొగ్గులకుంటలో తెలంగాణ కళా సారస్వత పరిషత్ లో 'భూపతి చంద్ర' స్మారక కథానికల బహుమతి ప్రదానోత్సవ సభ-26 భూపతి చంద్ర మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ ఎమ్.ఎల్.కాంతారావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథి సి.మృణాళిని మాట్లాడుతూ ఇప్పటికీ తెలుగు కథలలో ప్రమాణాలు కోల్పోకుండా ఉండడం గొప్ప విశేషం అన్నారు. విశిష్ట అతిథి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ 'భూపతి చంద్ర' కథ పోటీలు నిర్వహించడం, విజేతలకు బహుమతులు అందజేయడం తెలుగు సాహిత్యంలో కొత్త అనవాయతీ చేరిందన్నారు. గౌరవ అతిథి ప్రముఖ రచయిత మహమ్మద్ ఖదీర్ బాబు మాట్లాడుతూ సమాజాన్ని మేల్కొలిపే కథలు మరింతగా రావాలన్నారు. ఆత్మీయ అతిథి సినీ దర్శకులు బి.నరసింగ రావు మాట్లాడుతూ రచయితల ఊహజనిత శక్తి కళలు, కథానికల సృష్టిలో ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. సి.ఎస్.రాంబాబు నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో కథానికల పోటీల విజేతలు ప్రథమ బహుమతి సుంకోజ దేవేంద్ర చారి(అంతర్ధానం)కి, ద్వితీయ బహుమతి పొత్తూరి సీతారామరాజు(పులి నెత్తుటి ముగ్గు)కు, తృతీయ బహుమతి పుప్పాల కృష్ణమూర్తి(కన్నీటి వసంతం), ప్రోత్సాహక పురస్కారాలను డా.ఎం. సుగుణ రావు(ఒక కొడుకు తీర్పు), చొక్కర తాతారావు(ఇచ్ఛోటనే కద), మొయిద శ్రీనివాసరావు(అంబటి తట్ట), ఉయ్యూరు అనసూయ(రెండో కోణం), ఇంద్రగంటి మధుసూదనరావు(కర్టెన్)లకు ప్రదానం చేసి సన్మానంతో పాటు మెమెంటోల్లను అతిథులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డా.రాజారెడ్డి, బి.ఎస్.రాములు, వనపట్ల సుబ్బయ్య, అమరవాది నీరజ, గౌరిశంకర్, డా.కిషోర్, హకీమ్ రమేష్, విజయకుమార్, జి.విజయ, కోట్ల వెంకటేశ్వరరెడ్డి, గరిపల్లి అశోక్ పాల్గొన్నారు. బిసిఎంటి ట్రస్ట్ సభ్యులు వేదకుమార్ వందన సమర్పణ చేసారు.

# సేవా భావం అలవర్చుకోవాలి







**అక్షర వేదం రాయికల్ ఫిబ్రవరి 20,**
రామకృష్ణ డిగ్రీ మరియు పీజీ కళాశాల జగిత్యాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరంలో భాగంగా యోగ మరియు శారీరక వ్యాయామం చేయడం జరిగింది.. మొదటి సెషన్ లో భాగంగా ఈరోజు రాయికల్ మండలం రామారావు పల్లె గ్రామంలో గ్రామ పంచాయతీ పరిసరాలు మరియు ప్రైమరీ స్కూల్ ప్రాథమిక పాఠశాల పరిసరాలను శుభ్రం చేయడం చేయడం అలాగే గ్రామస్తులకు శ్రమదానం గురించి పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం ఓరియంటేషన్లో భాగంగా ప్రత్యేక అతిథిగా జాతీయ సేవా పథకం జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ రాపోలు గోపికృష్ణ హాజరై విద్యార్థులకు అలాగే వాలంటీర్లకు ఎన్ఎస్ఎస్ లో ఎలాంటి కార్యకలాపాలను నిర్వహించాలి, వాటి యొక్క లక్ష్యాలను ఉద్దేశాలను వివరించి ఉత్తమ విలువలను ఏ విధంగా అలవర్చుకోవాలి అనే అంశాలను వివరించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి అతిధులుగా విచ్చేసిన తాటి పెల్లి గంగాధర్, ఎన్ ఎస్ ఎస్ సీనియర్ వాలంటీర్ ప్రవీణ్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోటి రాజేందర్, ఉపసర్పంచ్ పోతరాజు జమున, కార్యదర్శి ఎర్ర వనిత, ఎన్ఎస్ఎస్ పి ఓ లు ఎండి అప్సర్, సాయిచంద్, ఫిజికల్ డైరెక్టర్ వాలంటీర్లు పాల్గొన్నారు.


# మోడల్ స్కూల్లో అగ్రికల్చర్ ప్రాక్టికల్స్ విజయవంతం




**అక్షర వేదం/మహాముత్తారం, ఫిబ్రవరి20 :**
మహాముత్తారం మండలం దొబ్బలపాడు మోడల్ స్కూల్ లో నిర్వహించిన అగ్రికల్చర్ ప్రాక్టీకల్స్ విజయవంతంగా పూర్తయినట్లు ప్రిన్సిపల్ మహమ్మద్ షరీఫ్ తెలిపారు. విద్యార్థులు వ్యవసాయం పై ప్రాథమిక అవగాహనతో పాటు ప్రాక్టికల్ జ్ఞానం పొందారన్నారు. పంటల విత్తనశీ, నాటు విధానం, మొక్కల సంరక్షణ, ఎరువుల వినియోగం వంటి అంశాలను ఉపాధ్యాయ పర్యవేక్షణలో నేర్చుకున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమ, వ్యవసాయం పట్ల ఆసక్తి పెరిగిందని అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన విద్యార్థులు మోడల్ స్కూల్ లో ప్రవేశాలు పొంది గొప్ప ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రజిత, ఒకేషనల్ టీచర్స్ అగ్రికల్చర్ అఖిల, అప్పారల్ ఆర్ట్స్ తేజ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన

**- డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి**



**అక్షర వేదం/ వనపర్తి :** గోపాల్ పేట్ మండలం తాడిపత్రి గ్రామానికి చెందిన అరుణ్ గౌడ్ చెల్లెలు వివాహం గోపాల్ పేట్ పద్మావతి ఫంక్షన్ హాల్ లో జరిగింది ఇట్టి వివాహానికి తెలంగాణ రాష్ట్ర ఏఐపిసి అధ్యక్షులు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఏఐపిసి అధ్యక్షులు నాగార్జున, గోపాల్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ జిల్లెల ప్రవీణ్ రెడ్డి, వనపర్తి మండల్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్, సీనియర్ నాయకులు కర్ణాకర్ రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.


## పలు వివాహాలకు హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**అక్షర వేదం/ వనపర్తి:** వనపర్తి మండలం, గోపాల్ పెట్ ఫంక్షన్ హాల్లో జరిగిన శ్రీ బిందు, అరవింద్ గౌడ్ ల వివాహానికి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి పట్టణం, బాలానగర్ కి చెందిన లక్ష్మి నారాయణ , ఆరాధ్యల వివాహానికి హాజరైన నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వనపర్తి పట్టణం కళ్యాణ సాయి గార్డెన్స్ లో జరిగిన బోరెల్లి రాములమ్మ, కీ"శే ఈశ్వరయ్య కుమారుడు తేజ, రాజేశ్వరీల వివాహానికి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. 12 వ వార్డుకు కి చెందిన రాకేష్ యాదవ్, మహేశ్వరిల వివాహానికి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. పెద్ద మందడి మండలం, జగత్ పల్లి గ్రామానికి చెందిన లక్ష్మి కాంత్ యాదవ్, జానకిల వివాహానికి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఈ కార్యక్రమంలో నందిమల్ల అశోక్, చిట్యాల రాము బీ అర్ యస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష మెలకువలు తెలుపుతున్న

**మండల అభివృద్ధి అధికారి నిశాంత్**



**అక్షర వేదం/మహాముత్తారం, ఫిబ్రవరి 20:** మహాముత్తారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతి సమయంలో స్థానిక ఎంపీడీవో నిశాంత్ పర్యవేక్షించి పరీక్షల పై ఉన్నటువంటి అపోహలను తొలగించాలని, కొన్ని మెలకువలను విద్యార్థులను ఉద్దేశించి తెలియపరచడం జరిగింది. ఈరోజు రాసిన ప్రీ ఫైనల్ గణిత పరీక్షకు సంబంధించి క్వశ్చన్ పేపర్లో ఉన్నటువంటి ప్రశ్నలను ఏ విధంగా జవాబులు రాశారని అడిగి తెలుసుకుని ఉన్న సందేహములున్నటువంటి ప్రశ్నలకు జవాబులను బోర్డుపై చేపించడం జరిగినది. పరీక్షల సమయం ఆసన్నమైందని కష్టపడి చదువుకోవాలని తద్వారా భవిష్యత్తును మార్చుకోవాల్సిన అవసరం ఉందని విద్యార్థులను ఉద్దేశించి మండల అభివృద్ధి అధికారి తెలియజేయడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు ఏడు దొడ్ల సురేందర్ తో పాటు ఉపాధ్యాయులు లావుడియా ప్రకాష్, హాట్కర్ దేవ్ సింగ్, జటోత్ రామ్ సింగ్, భూక్య మంజుల ,రఘుపతి రెడ్డి ,జయ మధుకర్ రావు పాల్గొన్నారు.

# ఢిల్లీలో ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వ సెలవుగా ప్రకటించాలి.**
**సేవాలాల్ ఉత్సవాలు నిర్వహించడానికి పదివేల కోట్లు బడ్జెట్ ను కేటాయించాలి .**
**పార్లమెంటు ఆవరణంలో సేవలాల్ విగ్రహాని ఏర్పాటు చేయాలి.**
**నంగారాబేరి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాలోతు రామన్న నాయక్.**



**బచ్చన్నపేట/ జనగామ పిబ్రవరి 20(అక్షరవేదం)** ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బంజారా లంబాడి హక్కుల పోరాట సమితి ఎల్ హెచ్ పి ఎస్ , గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు పాల్గొని సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా, నంగారాబేరి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాలోతు రామన్న నాయక్. మాట్లాడుతూ. సేవాలాల్ ఉత్సవాల కోసం కేంద్ర ప్రభుత్వం 10 వేల కోట్ల బడ్జెట్‌ను కేటాయించాలని, గిరిజనుల చిరకాల డిమాండ్లను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సేవాలాల్ మహారాజ్ జయంతిని దేశవ్యాప్తంగా అధికారిక సెలవు దినంగా ప్రకటించాలి. పార్లమెంట్ ఆవరణలో సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని, సెంట్రల్ హాల్‌లో లక్కీషా బంజారా మహారాజ్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలి. బంజారాల మాతృభాష గోర్ బోలిని రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలి.
వివిధ రాష్ట్రాల్లో ఎస్సీ, బీసీ, ఎన్ టి, డిన్ టి, వీ జే ఎన్ టి, విభాగాల్లో ఉన్న బంజారాలను ఎస్టి జాబితాలోకి చేర్చి సామాజిక న్యాయం చేయాలి. ఆంధ్రప్రదేశ్‌లోని అతిరామ్ బోదాసి మఠం ఆస్తులను, భూములను కబ్జాదారుల నుండి రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు ధారావత్ గణేష్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాలోతు రామన్న నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు ఇందల్ రాథోడ్, ఇతర ముఖ్య నాయకులు, మహిళా విభాగ ప్రతినిధులు పాల్గొన్నారు. గిరిజన హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

## ప్రజా పాలనకు పట్టం కట్టిన పట్నం ప్రజలు

**డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి**



**అక్షర వేదం/ వనపర్తి:** వనపర్తి మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన కౌన్సిలర్లను సన్మానించారు.
కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పట్టణాలు అభివృద్ధి చేసుకుందాం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విశ్వసిస్తు ప్రజలు మరోసారి మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కి అండగా నిలిచారని తెలంగాణ రాష్ట్ర ఏఐపిసి అధ్యక్షులు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో 33 వార్డులకు 22 వార్డులలో కాంగ్రెస్ పార్టీ జెండా ఘనవిజయం సాధించడం ఆదిత్య రెడ్డి హర్షం వ్యక్తం చేశారు
ఆదిత్య రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి 2 సంవత్సరాలు గడుస్తున్నా మున్సిపల్ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారు. అని అన్నారు. రాష్ట్రంలో 80 శాతానికి పైగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో సత్తా చాటింది అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పట్టణాలు అభివృద్ధి చేసుకుందాం అని అన్నారు. మునిసిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ,బీజేపీకి ప్రజలు చెంపపెట్టు లాగా తగిన బుద్ధి చెప్పారు అని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల వరకు ఫామ్ హౌస్ కే బిఆర్ఎస్ పార్టీని పరిమితం చేస్తాం అని అన్నారు. కెసిఆర్ ను నమ్మి అధికారమిస్తే లక్షల కోట్లు దోచుకొని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు నమ్మి 10 సంవత్సరాలు అధికారము ఇస్తే ప్రజలను బీఆర్ఎస్ పార్టీ కెసిఆర్ కుటుంబం మోసం చేసింది అని అన్నారు. బీఆర్ఎస్ రాజకీయ ఉనికి కాపాడుకునేందుకు చేసిన డ్రామాలు బెడిసి కొట్టాయి అన్నారు. మరో 10 సంవత్సరాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ప్రజలు ఆశీర్వదించాలి అని అన్నారు
వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కేడర్ అంతా సమిష్టిగా కృషి చేసి అభ్యర్థుల గెలుపుకు సహకరించడం ద్వారా
వనపర్తి కార్పొరేషన్ పీఠాన్ని దక్కించుకోవడం ద్వారా ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తన పట్టును మరోసారి నిరూపించుకుంది అని అన్నారు. ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ వనపర్తి మున్సిపల్ చైర్మన్ మిడి దొడ్డి మాధవి, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, కౌన్సిలర్స్ అరుణ జ్యోతి శ్రీనివాస్ గౌడ్, కదిరే నాగమ్మ రాములు, కోట్ల శిరీష రవి, జంగిడి రవి సరిత, ధనలక్ష్మి, శారదా బ్రహ్మచారి,బండారు విజయలక్ష్మిలను ఆదిత్య రెడ్డి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, పెద్దమందడి మండల్ నాయకులు ఐ .సత్య రెడ్డి,వనపర్తి జిల్లా ఏఐపిసి అధ్యక్షులు నాగార్జున, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సమద్ మియా, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, దివాకర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ అభివృద్ధికి పాటుపడాలి.

**- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు**



**అక్షర వేదం/జయశంకర్ భూపాలపల్లి, ఫిబ్రవరి21 :** జిల్లా గ్రంథాలయ సంస్థ జయశంకర్ భూపాలపల్లి నందు 2026- 2027 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించిన బడ్జెట్ సర్వసభ్య సమావేశము జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సర్వసభ్య సమావేశంలో 2026 -2027 ఆర్థిక సంవత్సరంకు సంబంధించిన బడ్జెట్ అంచనాలు సంచాలకులు, పౌర గ్రంథాలయ శాఖ తెలంగాణ హైదరాబాద్ వారికి ప్రతిపాదనలు పంపుటకు అనుమతించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు మాట్లాడుతూ.. జిల్లాలోని గ్రంథాలయాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయుటకు నూతన పుస్తకంలు కొనుగోలు చేయుటకు ప్రాముఖ్యత చూపాలని అన్నారు. జిల్లాలోని గ్రామ పంచాయతీల నుండి రావలసిన గ్రంథాలయ పన్నును జిల్లా గ్రంథాలయ సంస్థ జయశంకర్ భూపాలపల్లికి జమ చేయాలని జిల్లా పంచాయతీ ఆధీకారులను కోరారు. గ్రంథాలయ పన్ను సకాలంలో చెల్లించినట్లయితే పాఠకులకు మెరుగైన సేవలను అందించుటకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి టి.శ్రీలత, విద్యాశాఖ నుండి కృష్ణమోహన్, జిల్లా పంచాయతీ శాఖ నుండి మోహన్, జిల్లా పౌర సంబంధాల సమాచార శాఖ నుండి రంజిత్, గ్రంథాలయ సిబ్బంది టీ. చంద్రమౌళి పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

**-మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి.**
**-స్థానిక సమస్యల పరిష్కారంలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిది**
**-మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్.**
**-మేడిపల్లి ప్రెస్ క్లబ్ డైరీ ఆవిష్కరించిన మల్కాజిగిరి ఎంపీ,మేడ్చల్ ఎమ్మెల్యే.**





**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి/ మేడిపల్లి:ఫిబ్రవరి 20,** బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని వేదిక బాంక్వేట్ హాల్ లో శుక్రవారం మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ 2026 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం క్లబ్ అధ్యక్షుడు చిర్ర శ్రీధర్ రెడ్డి ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిధులుగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొన్ని 2026 డైరీ ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సమస్యల పరిష్కారంలో లోకల్ జర్నలిస్టుల పాత్ర మరువలేనిదని,నేడు సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైందన్నారు. ప్రభుత్వాలకు ప్రజలకు మద్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఇంకా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వడ్డెమాను సుందర్,కోశాధికారి మరాటి మల్లేష్,సలహదారులు కల్కూరి ఎల్లయ్య, పీర్జాదిగూడ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి,బోడుప్పల్ నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి,మాజీ డీప్యూటి మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,సీపీఎం మండల కార్యదర్శి సృజన,సీపీఐ మండల కార్యదర్శి రచ్చ కిషన్,మాజీ కోఆప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్ రెడ్డి,కొత్త రవిగౌడ్,మాజీ ఎంపిపీ బండారు శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపిటిసి నర్సింగ్ రావు,కె వెంకటేష్ గౌడ్,మైనారిటీ అధ్యక్షుడు మదార్, ఉపాధ్యక్షుడు చింత రమేష్, సీనియర్ సభ్యులు ననుబోతు రాము యాదవ్,దూడల విష్ణుగౌడ్, కోఆర్డినేటర్ రావు నాగిరెడ్డి, సంయుక్త కార్యదర్శులు చిన్నం మధు,దాసరి దయాకర్ రెడ్డి,నీరుడి అంజన్ కుమార్,కార్యవర్గ సభ్యులు చిన్నం గణేష్,భూష గణెష్,మరాటి మత్స్యగిరి,జక్కు భగీరద్ రెడ్డి,మోతె రఘు తిరుపతి రెడ్డి,జంగ నరేందర్ యాదవ్,బైరెడ్డి సందీప్ రెడ్డి,బి సిద్దు,తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ శాఖలో టైపిస్ట్ కం కంప్యూటర్ ఆపరేటర్లను కొనసాగించాలి



**అక్షర వేదం, మంచిర్యాల, ఫిబ్రవరి 20** మంచిర్యాల జిల్లాలోని రెవిన్యూ శాఖలో టైపిస్ట్ కం కంప్యూటర్ ఆపరేటర్లను కొనసాగించాలని టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి కి వినతి పత్రం సమర్పణ. ఈ రోజు మంచిర్యాల జిల్లా రెవెన్యూ శాఖలో పనిచేస్తున్నటువంటి టైపిస్ట్ కం కంప్యూటర్ ఆపరేటర్స్ అధ్యక్షులు వెంకటేష్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు గడియారం శ్రీహరి కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. గత 20 సంవత్సరాలుగా రెవెన్యూ శాఖలో 632 మంది టైపిస్టు కం కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్నామని రెవెన్యూ శాఖలో ప్రభుత్వం నుంచి ఎటువంటి అభివృద్ధి కార్యక్రమం వచ్చిన నిరంతరం కష్టపడుతూ 2009,2014,2018,2023 ఎన్నికలలో మరియు లారప్ 2017 అమలు చేయడంలో టైపిస్టు కం కంప్యూటర్ ఆపరేటర్లు నిరంతరం కృషి చేశారని కావున రాష్ట్రంలో ఉన్న టైపిస్ట్ కం కంప్యూటర్ ఆపరేటర్ ల యవ్వన జీవితం మొత్తం రెవెన్యూ శాఖలోనే పూర్తయిందని ఇప్పుడు ఇతర ఉద్యోగాలకు వెళ్లాలంటే కూడా చాలా కష్టంగా ఉంది అని అందరి కుటుంబాలు రోడ్డున పడే అవకాశం కలదని కావున ప్రభుత్వం సానుకూలంగా మానవతా దృకృథంతో అందరికీ న్యాయం చేయాలని తెలపడం జరిగినది. దీనికి గాను టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న టైపిస్ట్ కం కంప్యూటర్ ఆపరేటర్స్ కు న్యాయం జరిగే విధంగా టిఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ దృష్టికి తీసుకెళ్లి ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి తో చర్చించే విధంగా సహాయ సహకారాలు అందిస్తానని తెలపడం జరిగింది. టిఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి సానుకూలంగా స్పందించినందుకు టైపిస్ట్ కం కంప్యూటర్స్ తరపున కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటేష్ అనిత రవి షారూక్ తదితరులు పాల్గొన్నారు..

# కార్పొరేటర్లను ఘనంగా సన్మానించిన టిఎన్జీవో లు



**అక్షర వేదం, మంచిర్యాల్, ఫిబ్రవరి 20** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లను ఘనంగా సన్మానించిన టిఎన్జీవో మంచిర్యాల జిల్లా శాఖ ఈ రోజు టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ తొలి కార్పొరేటర్లుగా ఎన్నికైన రాచకొండ గోపాల్ రావు ని, సుదమల్ల హరికృష్ణ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానం చేయడం జరిగినది. తదుపరి మంచిర్యాల మున్సిపల్ కార్పొరేటర్ల తో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు శ్రీహరి చర్చిస్తూ ఉద్యోగులకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందించాలని తెలపడం జరిగినది. కార్పొరేటర్లు మాట్లాడుతూ మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ను అభివృద్ధి చేస్తానని దీనికి ఉద్యోగుల సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉండాలని, ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు ఉన్న సహాయ సహకారాలు అందిస్తానని తెలుపడం జరిగినది. దీనికిగాను కార్పొరేటర్లకు టిఎన్జీవో మంచిర్యాల జిల్లా పక్షాన కృతజ్ఞతలు తెలుపడం జరిగినది. ఈ సన్మాన కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య,అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, రాంకుమార్, తిరుపతి అంజయ్య, కేజియా రాణి, పద్మ లత,నరేందర్, శ్రీధర్ రాజు, సంయుక్త కార్యదర్శిలు సునీత, ప్రభు, సురేందర్, రోశయ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రావణ్, పబ్లిసిటీ సెక్రటరీ యూసుఫ్, స్పోర్ట్స్ సెక్రటరీ అనురాగ్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, కార్యదర్శి అజయ్ ప్రశాంత్, లక్షటిపేట యూనిట్ అధ్యక్షులు గొల్ల శ్రీనివాస్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్, మందమర్రి యూనిట్ అధ్యక్షులు సుమన్, చెన్నూరు యూనిట్ అధ్యక్షులు అభిషేక్, కన్నెపల్లి యూనిట్ అధ్యక్షులు పద్మనాభం,జిల్లా కార్యవర్గ సభ్యులు పద్మజ, రాజేందర్,కుమార్, మోసిన్, ప్రణవా నందు, సరిత తదితరులు పాల్గొన్నారు..

## హైందవ స్వరాజ్య సేన మొగిలిపేటనూతన కమిటీ ఎన్నిక.



**అక్షర వేదం /మల్లాపూర్: ఫిబ్రవరి:20** మండలం లో ని మొగిలిపేట గ్రామంలో హైందవ స్వరాజ్య సేన నూతన కమిటీ ని శు క్రవారం ఎన్ను కోవడం జరిగింది వారి ఆధ్వర్యంలో ఇందులో భాగంగాఅధ్యక్షులుగ గడ్డం ప్రవీణ్.ఉపాధ్యక్షులు గ పీట్ల సాయిరాం.క్యాసియర్గా మాసుల రాకేష్ రైటర్ గ నైనేని లక్ష్మణ్.సలహాదారుగ గొల్లవత్తిని విజయ్.సోషల్ మీడియా ఇంచార్జ్ మద్దూరి ప్రశాంత్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యమానికి సహకరించిన వారందరికీ హైందవ స్వరాజ్య సేన తరపున ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు

## అడవిముత్తారం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**అక్షర వేదం/మహాముత్తారం, ఫిబ్రవరి 20 :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడివి ముత్తారం పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. అడివిముత్తారం మండలం మావోయిస్టు ప్రాబల్య ప్రాంతం కనుక సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులను వారి ఫిర్యాదులను పరిష్కరిస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని మధ్యవర్తులకు ఎలాంటి తావు కల్పించకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడివి ముత్తారం ఎస్సై మహేందర్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మహాముత్తారం జిల్లా పరిషత్ హై స్కూల్ లో తల్లిదండ్రుల సమావేశం




**అక్షర వేదం/మహాముత్తారం, ఫిబ్రవరి 20:** మహాముత్తారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నేడు ఉదయం10 గంటలకు తల్లిదండ్రుల సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థులు సంవత్సరములో జరిగినటువంటి ప్రగతిని, వారి క్రమశిక్షణ, విద్యార్థులు రాబోయే పరీక్షలలో ఎలా ముందుకెళ్లాలో ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుంది. ప్రతి విద్యార్థి యొక్క తల్లి తండ్రి లు తప్పక ఈ సమావేశానికి హాజరు కావాలని తల్లిదండ్రులను ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్టు వారిగా ఉన్న ఉపాధ్యాయులు పాల్గొననున్నారు.

## మొగిలిపేట ట్రాక్టర్ ప్రమాద బాధితులకు మరణధ్రువీకరణ పత్రాలు



**అందజేత. అక్షర వేదం / మల్లాపూర్ :ఫిబ్రవరి :20** మండలం లో ని మొగిలిపేట లో ఇటీవల జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో మరణించినటువంటి కుటుంబాలకు గ్రామపంచాయతీ పాలకవర్గం సర్పంచ్ కళా రమేష్ ఉప సర్పంచ్ దండవేని రాజేందర్ గ్రామంలోని వార్డు సభ్యులు అందరూ కలిసి వారి ఇండ్లకు వెళ్లి మరణ ధ్రువీకరణ పత్రాలు అందజేయడం జరిగింది భవిష్యత్తులో ప్రభుత్వపరంగా ఏ అవసరమున్న పాలకవర్గం అండగా ఉండి వారికి సహాయ సహకారాలు అందిస్తామని బాధ్యతతో కూడిన భరోసా కల్పించడం జరిగింది ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ పాలక వర్గం కాంగ్రెస్ కార్యకర్త తెలుకంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఇంటి పన్ను, ట్రేడ్ లైసెన్స్ లను
# 100% పూర్తి చేయాలి

**జైపూర్ ఎం పి ఓ శ్రీపతి బాపు రావు**



**అక్షర వేదం,జైపూర్, ఫిబ్రవరి 20**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండల లోనీ జైపూరు, ముదిగుంట, మిట్టపల్లి గ్రామ పంచాయతీ ల లో ఇంటి పన్ను పన్ను వసూళ్ల ను శ్రీపతి బాపు రావు ఎంపీవో, ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఇంటి పన్ను వసూళ్లను ట్రేడ్ లైసెన్స్ లను ముమ్మరం చేసి 100% పూర్తి చేయాలని ఆదేశాంచడం జరిగింది ఈ కార్యక్రమం జైపూర్ గ్రామ సర్పంచ్ కూన భాస్కర్ , పంచాయతీ కార్యదర్శి బి. ఉదయ్ కుమార్ , బొడ్డుసాయి, జూనియర్ అసిస్టెంట్ టి.మల్లేష్ లు పాల్గొన్నారు.

# నేడు జైపూర్ మండలంలో విద్యుత్ అంతరాయం



**అక్షర వేదం, జైపూర్, ఫిబ్రవరి 20**
జైపూర్ మండలం పరిధిలోగల గ్రామాల విద్యుత్ వినియోగదారులందరికి తెలియజేయునది ఏమనగా నేడు అనగా తేది: 21.02.2026 మూడవ శనివారం రోజున 33 కేవీ లైన్ల మరమ్మత్తు పనులు చేయుటకు నిర్ణయించడమైనది. కావున జైపూర్ మండలం పరిధిలోగల జైపూర్, ఇందారం, కుందారం, పౌనూర్ నాలుగు సబ్ స్టేషన్లకు ఉదయం 10:00 గంటల నుండి మద్యాహ్నం 02:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుంది. కావున వినియోగదారులకు సహకరించగలరని మనవి. జైపూర్ ఎ ఇ మనోహర్.

# ఛత్రపతి శివాజీ జయంతి శోభాయాత్ర



**అక్షర వేదం, జైపూర్, ఫిబ్రవరి 20**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలలో భాగంగా శోభాయాత్ర ర్యాలీలో ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తితో, ఛత్రపతి శివాజీ కమిటీ జైపూర్ ఆధ్వర్యంలో సాయి మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు అద్భుతమైన కరాటే ప్రదర్శన చేశారు.
పిల్లలు తమ శ్రమ, పట్టుదల, క్రమశిక్షణతో ఎంతో కష్టపడి సాధన చేసి ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. వారి ధైర్యం, ఆత్మవిశ్వాసం అందరినీ ఆకట్టుకున్నాయి. పిల్లలతో పాటు వారి మాతృమూర్తులు కూడా ర్యాలీలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ఛత్రపతి శివాజీ సేన సభ్యులకు సాయి మార్షల్ ఆర్ట్స్ అకాడమీ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.
మా పిల్లలు చేసిన కృషి, శ్రమ, శిక్షణ ఫలితంగా ఈ ప్రదర్శన విజయవంతమైంది. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాల్లో మరింత ప్రతిభ కనబరుస్తారని ఆశిస్తున్నాము.

## కూచిరాజు పల్లి లో సొంత ఇంటి నిర్మాణానికి భూమి పూజా చేసిన లబ్ధిదారు లు

**సాకారం అవుతున్న పేదోడి సొంతింటి కల**
**అర్హులైన ప్రతి పేదవాడికి న్యాయం చేయడమే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం**



**అక్షర వేదం/మంథని,ఫిబ్రవరి 20:**
మంథని మునిసిపాలిటీ పరిధి ఐదో వార్డ్ కూచిరాజుపల్లిలోని బందెల మనోజ్,కళ్యాణి వారి కుటుంబ సభ్యులు సొంత ఇంటి నిర్మాణానికి శుక్రవారం రోజున భూమి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు ప్రత్యేక కృషితో అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇంటికి కలను నిజం చేయాలని ప్రత్యేక కృషి చేస్తున్నారు.శ్రీధర్ బాబు ప్రాతినిధ్యం వహిస్తున్న మంథని నియోజకవర్గానికి ఎక్కువ మొత్తంలో సంక్షేమ ఫలాలు,అభివృద్ధి కార్యక్రమాలు పేదోడికి అందించాలనే దృఢ సంకల్పంతో వారు పనిచేయడం జరుగుతుంది.మా జీవితంలో సొంతింటి కల నిజమవుతుందని మేము భావించలేదు.కానీ మా సొంత ఇంటి కలను నిజం చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి మేము ఎప్పుడు రుణపడి ఉంటామని వారు కృతజ్ఞతలు తెలియజేశారు..

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు సాకారం చేయాలి

**గోడకొండ్లలో కాంస్య విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**




**చింతపల్లి, ఫిబ్రవరి 20 అక్షర వేదం**
తొలి తరం తెలంగాణ ఉద్యమకారుడు, స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ఆచరణలో పెట్టాల్సిన బాధ్యత అందరిదని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మండలంలోని నాగార్జునసాగర్ హైవే గోడకొండ్ల వెంకటేశ్వర (మాల్) మార్కెట్‌లో ఏర్పాటు చేసిన బాపూజీ కాంస్య విగ్రహాన్ని ఎమ్మెల్యే జిల్లా నాయకులతో కలిసి ఆవిష్కరించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధేయవాది, తెలంగాణ ఉద్యమ తొలి తరపు నేతగా బాపూజీ చేసిన త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చూపిన మార్గంలోనే సంక్షేమ పథకాలను అమలు చేయడమే నిజమైన నివాళి అవుతుందని అన్నారు.కార్యక్రమంలో గోడకొండ్ల సర్పంచ్ కాశగోని వెంకటయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు, పద్మశాలి సంఘం ప్రతినిధులు, విగ్రహావిష్కరణ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, వ్యాపారులు పాల్గొన్నారు. అతిథులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం పండ్ల పంపిణీ, భోజన వసతి ఏర్పాటు చేశారు.

## నిజాయితీ చాటుకున్న గుర్రంపోడు 108 అంబులెన్స్ సిబ్బంది

**ప్రశంసా పత్రాలు అందజేసిన నల్గొండ జిల్లా ఎస్పీ**



**గుర్రంపోడు ఫిబ్రవరి20 అక్షర వేదం**
ఈనెల 9వ తారీఖున గుర్రంపోడు మండలం జూనుతల స్టేజి వద్ద కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొట్టడం జరిగింది.ఈ ప్రమాదానికి సంబంధించిన సమాచారం అందుకున్న గుర్రంపోడు 108 అంబులెన్స్ సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని గాయపడిన క్షతగాత్రులను అంబులెన్స్ లో తీసుకుని వారికి అవసరమైన ప్రథమ చికిత్స చేసుకుంటూ క్షేమంగా దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ చేయడం జరిగింది.గాయపడిన క్షతగాత్రుడి వద్దనున్న 1,50,000 రూపాయలను క్షతగాత్రుని యొక్క బంధువులకు అందజేయడం జరిగింది.ఇట్టి విషయంలో నిజాయితీగా చాటుకున్న గుర్రంపోడు 108 సిబ్బంది ఈఎంటీ వెలుగు సత్యనారాయణ,పైలట్ మారేపల్లి వెంకటేశ్వర్లు లను శుక్రవారం నల్గొండ పోలీస్ కేంద్ర కార్యాలయంలో నల్గొండ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇక ముందు కూడా ఇలాగే నిజాయితీగా నిస్వార్థంగా పేద ప్రజలకు సేవలు అందించాలని మరియు అన్ని డిపార్ట్మెంట్లలో కూడా ఇదే విధంగా నిజాయితీగా ఉండాలని వారు సూచించారు.

# చికిత్స పొందుతూ మాజీ సర్పంచ్ మృతి



**నారాయణఖేడ్,ఫిబ్రవరి 20 అక్షర వేదం**
కంగ్టి మండలంలోని సుక్కల్ తీర్థ్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రమేష్ పాటిల్ (49) ఆసుపత్రిలో చికిత్స పొందుతు శుక్రవారం నాడు మృతి చెందారు.ఈనెల 10 వ తేదీన ముర్కుంజాల్ బ్రిడ్జ్ వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి తీవ్ర గాయాలపాలయ్యారు. సంగారెడ్డి లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు శుక్రవారం నాడు ఆయన మృతి చెందారు.మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# పోలీస్ స్పోర్ట్స్ మీట్ లో బ్రౌంజ్ మెడల్ సాధించిన ఖేడ్ వాసి




**నారాయణఖేడ్,ఫిబ్రవరి 20 అక్షర వేదం**
హైదరాబాద్ లో జరుగుతున్న తెలంగాణ 4వ పోలీస్ మీట్ లో రేంజ్ 1 నుండి నారాయణఖేడ్ పట్టణానికి చెందిన బ్యాట్మింటన్ క్రీడాకారుడు అబ్దుల్ సాజిద్ పాల్గొని బ్రౌంజ్ మెడల్ సాధించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐజీపీ గజరావ్ భూపాల్ ఈ సందర్భంగా బహుమతి ప్రదానం చేశారు.సాజిద్ విజయం పట్ల 4వ బేటాలియన్ కమాండెంట్ డి.శివప్రసాద్ రెడ్డి, రేంజ్ 1రాజ శ్రీధర్ రాజా,రాజ విజయ్, అదేవిధంగా నారాయణఖేడ్ బాడ్మింటన్ అసోసియేషన్ బృందం మరియు నారాయణఖేడ్ వ్యాయమ ఉపాధ్యాయుల సంఘం బాధ్యులు సాజిద్ కు అభినందనలు తెలిపారు..

# చిత్రలేఖనంలో సత్తా చాటిన గాదె సాహితీ

**కలర్ అండ్ క్లిక్ కాంటెస్ట్ లో ప్రథమ బహుమతి**



**హైదరాబాద్ ఫిబ్రవరి 20,అక్షర వేదం**
సిప్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కలర్ అండ్ క్లిక్ కాంటెస్ట్ కాంపిటీషన్ లో గాదె సాహితీకి ప్రథమ బహుమతి లభించింది. ఈసందర్భంగా సాయి వాణి గ్రామర్ స్కూల్ ప్రిన్సిపాల్, అంజన్ రెడ్డి కాంపిటీషన్ లో ఘనత చాటిన, విద్యార్థిని విద్యార్థులకు విన్నర్ సర్టిఫికేట్ లను అందించారు. అనంతరం ప్రిన్సిపాల్ అంజన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులను చైతన్య పరుచుటకు, వారిలో దాగివున్న కళలను వెలికితీయుటకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడుతాయని అన్నారు. ఈకార్యక్రమం నిర్వహిస్తున్నా సిప్ అకాడమీ వారికి అభినందనలు తెలిపారు.